ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ రోజు దేశవ్యాప్తంగా ప్రజలు రాజ్యంగ దినోత్సవం సంవిధాన్ దివస్ ని జరుపుకుంటున్నారు.

2. భారత పార్లమెంట్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు.

3. తెలంగాణలోని హైదరాబాద్ లో **Safran Aircraft Engine Services India-SAESI facility** ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ఈ రోజు ప్రారంభించారు.

4. నవంబర్ 26 2008 ముంబై ఉగ్రవాద దాడిని పురస్కరించుకుని రాష్ట్రపతి, రక్షణ మంత్రి, హోంమంత్రి ప్రాణాలు కోల్పోయిన ధీర సైనికులకు ఈ రోజు నివాళులర్పించారు.

-------------------------

**SAMVIDHAN DIWAS**

ఈ రోజు దేశం మొత్తంగా ప్రజలు రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన్ దివస్ జరుపుకుంటున్నారు. హమారా సంవిధాన్-హమారా స్వాభిమాన్ అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం వేడుకలు జరుగుతున్నాయి.

**NSD**

**--------------------**

**CONSTITUTION DAY EARLY**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాజ్యాంగ ప్రవేశికను చదివారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత పార్లమెంట్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని రాష్ట్రపతి ముర్ము ఉద్ఘాటించారు. గత దశాబ్దంలో, ప్రజల ఆకాంక్షలను ఎలా నెరవేర్చాలో పార్లమెంటు చూపించిందని రాష్ట్రపతి అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజల సమిష్టి, వ్యక్తిగత గౌరవం రెండూ రక్షించబడాలని రాజ్యాంగ నిర్మాతలు కోరుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు.

**BYTE PRESIDENT**

రాజ్యాంగం స్వేచ్ఛ కోసం పోరాడిన లక్షలాది మంది దేశ ప్రజల సమిష్టి జ్ఞానం, త్యాగం కలలను కలిగి ఉందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. గొప్ప పండితులు, ముసాయిదా కమిటీ, రాజ్యాంగ అసెంబ్లీ సభ్యులు కోట్లాది మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి అంతర్దృష్టితో కూడిన ఆలోచనలను అందించారని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ వంటి వారికి రాధాకృష్ణన్ నివాళులర్పించారు.

**BYTE VP**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తన ప్రసంగంలో రాజ్యాంగ మార్గదర్శకత్వంలో, దేశం సుపరిపాలన సామాజిక-ఆర్థిక అభివృద్ధి పరివర్తనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించిందని అన్నారు. గత ఏడు దశాబ్దాలుగా, సామాజిక న్యాయం సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి దేశంలో విధానాలు చట్టాల రూపకల్పనకు రాజ్యాంగం నాయకత్వం వహించిందని ఆయన అన్నారు.

**BYTE OM BIRLA**

భారత రాజ్యాంగ సభ ఛైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్‌లకు లోక్‌సభ స్పీకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీలతో సహా తొమ్మిది భాషలలో రాజ్యాంగం యొక్క అనువాద సంస్కరణను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రితో పాటు ఉభయ

సభల సభ్యులు పాల్గొన్నారు.

**NSD**

**--------------------**

**PM- SAESI**

తెలంగాణలోని హైదరాబాద్ లో **Safran Aircraft Engine Services India-SAESI facility** ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.... విస్తరిస్తున్న అంతర్జాతీయ గగనయాన విపణిలో భారత్ భాగం అవుతుందని అన్నారు. మనదేశ పెట్టుబడుల ఆవిష్కరణల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహ పథకాలు ప్రపంచస్థాయి సంస్థలను భారత్ ను తమ గమ్య స్థానంగా ఎన్నుకునేటట్లు చేశాయని అన్నారు. అంతర్జాతీయంగా పెట్టుబడులను పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చరిత్రలోనే చెప్పుకోదగ్గ  సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. **SAESI facility** సుస్థిర, ఆత్మనిర్భర భారత నిర్మాణంలో ఒక ముఖ్యమైన ముందడగు అని ప్రధానమంత్రి అన్నారు.

**BYTE- PM MODI**

SAESI అనేది ప్రముఖ ఏవియేషన్ ప్రొపల్షన్ ఇంజిన్‌ల కోసం సఫ్రాన్ కోసమే అంకితమైన నిర్వహణ, మరమ్మత్తు ఓవర్‌హాల్  - MRO సదుపాయం ఈ ఫెసిలిటి ఎయిర్ బస్ A320 నియో 737MAX AIRCRAFT నిర్వాహణలో ఉపయోగపడుతుంది.

**NSD**

**--------------------**

**PREZ-26/11**

నవంబర్ 26 2008 ముంబై ఉగ్రవాద దాడిని పురస్కరించుకుని రాష్ట్రపతి దేశ ప్రజలను రక్షించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ధీర సైనికులకు ఈ రోజు నివాళులర్పించారు.  ఆ సైనికులు చేసిన అత్యున్నత త్యాగాన్ని జాతి కృతజ్ఞతతో గుర్తుంచుకుంటుందని సామాజిక మాధ్యమ పోస్టులో రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రగతి పథంలో ముందుకు సాగడానికి ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి పౌరుడు నిబద్ధతతో కట్టుబడి ఉండాలని,

దృఢమైన, సుసంపన్నమైన భారత నిర్మాణం కోసం తీర్మానించుకోవాలని రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పినవారికి  నివాళులర్పించారు. ఉగ్రదాడిని దృఢ సంకల్పంతో ఎదుర్కొన్న పోలీసులు, రక్షణ బలగాలకు రక్షణ మంత్రి సామాజిక మాధ్యమ పోస్టు ద్వారా నివాళులర్పించారు. ఉగ్రవాదం ఏ ఒక్క దేశానికే కాకుండ మొత్తం మానవాళికి శాపంగా పరిణమించిందని, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ధీర సైనికులకు సామాజిక మాధ్యమ సందేశంలో హోంమంత్రి నివాళులర్పించారు.

**NSD**

**--------------------**

**NATIONAL MILK DAY**

ఈ రోజు జాతీయ పాల దినోత్సవం సందర్భంగా మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రాజన్ సింగ్  న్యూఢిల్లీలో జాతీయ గోపాల్ రత్న అవార్డులు 2025ను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో, పశువులు  పాడి పరిశ్రమ రంగాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన కీలక కార్యక్రమాలను  ప్రారంభించనున్నారు. ఇందులో వివిధ పశుజాతులను అభివృద్ధి పరిచే క్షేత్రాల ప్రారంభం, దేశంలో పశువైద్య మౌలిక సదుపాయాల కనీస అవసరాల కోసం మార్గదర్శకాల ఆవిష్కరణ  విధాన ప్రణాళిక కోసం మెరుగుపరిచిన సమగ్ర సమాచారాన్ని అందించే ప్రాథమిక పశుసంవర్ధక గణాంకాలు 2025 ప్రారంభం ఉన్నాయి.

**NSD**

**--------------------**

**COMMONWEALTH SPORT GENERAL ASSEMBLY**

గ్లాస్గో లోని కామన్ వెల్త్ క్రీడల జనరల్ అసెంబ్లీలో భారత్ సారథ్యంలో 2030లో కామన్ వెల్త్ క్రీడలను నిర్వహించడానికి అధికారికంగా అనుమతులు ఇవ్వడానికి రంగం సిద్ధమైంది. ప్రపంచ మల్టీ స్పోర్ట్స్ హబ్ గా భారత్ ను నిలబెట్టడానికి ఈ క్రీడల నిర్వహణ ఒక ముఖ్యమైన ముందడుగు కానుంది. 2010లో భారత్ ఈ క్రీడలను ఢిల్లీలో నిర్వహించగా ఈసారి ఈ క్రీడల

నిర్వహణ అహ్మదాబాద్ లో నిర్వహించనున్నారు. దీని కోసం గత దశాబ్దకాలంగా నగరంలోని ఆటల, క్రీడల మౌలిక సదుపాయాలను చెప్పుకోదగినంతగా మెరుగుపరిచారు.

**NSD**

--------------------

**FACT CHECK - NEW LABOUR CODES**

ఉద్యోగులకు శ్రామికులకు సామాజిక భద్రత కనీస వేతనాలకు భరోసా కల్పించడంలో నూతన శ్రామిక సంస్కరణలు NEW LABOUR CODES అసంబద్ధమైనవిగా ఉన్నాయని జరుగుతున్న నకిలీ ప్రచారాన్ని ప్రభుత్వం తోచిపుచ్చింది. దీని ప్రకారం అసంఘటిత రంగంలో ఉన్న 90 శాతం మంది ఉద్యోగులు ఈ సంస్కరణల పరిధికి వెలుపలనే ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకి చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం ఈ ప్రచారాన్ని నకిలీదిగా పేర్కొంది. కనీస వేతనాలు అన్ని రంగాల్లోని ఉద్యోగులకు వర్తిస్తాయని ఈ విభాగం పేర్కొంది. గిగ్, ప్లాట్ ఫాం, డోమెస్టిక్ వర్గాలకు చెందే సంఘటిత, అసంఘటిత రంగాల్లోని ఉద్యోగ శ్రామికులందరూ సామాజిక భద్రత యంత్రాగం పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది.

**NSD**

--------------------

**TELANGANA-NORTH EAST CONNECT**

తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ రెండవ దశ, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ కేవలం సాంస్కృతిక మార్పిడిని మాత్రమే కాకుండా, వికసిత్ భారత్ విస్తృత జాతీయ దృక్పథానికి అర్థవంతమైన సహకారాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈశాన్య ప్రాంతం నేడు అభివృద్ధి, శక్తి విశ్వాసాన్ని ప్రదర్శిస్తోందని, తెలంగాణ దాని పురోగతికి మద్దతు ఇవ్వడంలో అభివృద్ధి ఫలాలు పంచుకోవడంలో సహాయక పాత్ర పోషిస్తుందని గవర్నర్ ఆకాంక్షించారు. తెలంగాణలోని టి-హబ్ వి-హబ్ వంటి సంస్థలు అంకుర పరిశ్రమలను ప్రోత్సహించగలవని, ఉద్యోగాలను సృష్టించగలవని ఇరు ప్రాంతాలలో యువతకు ప్రయోజనం చేకూర్చే వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను నిర్మించగలవని గవర్నర్ అభిప్రాయ పడ్డారు.